ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 1 | పేజీలు: 8 | వెల: రూ.3/- | శుక్రవారం 17 ఏప్రిల్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

**అత్యధికంగా ఆదిలాబాద్‌లో 43.8 డిగ్రీలు**

**తెలంగాణలో అధికంగా నమోదవుతున్న గరిష్ఠ ఉష్ణోగ్రతలు**

**ఎండ ప్రభావానికి తీవ్రమైన వేడి, ఉక్కపోత**

**మరో రెండ్రోజులు ఎండల తీవ్రత పెరిగే అవకాశం**

**ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్**



**హైదరాబాద్, ఏప్రిల్ 16 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. దీంతో గరిష్ఠ ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే భానుడు ఉగ్రరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. మధ్యాహ్నం 12:30 నుంచి 3 గంటల మధ్య ఎండ తీవ్రత మరింత ఎక్కువగా ఉండటంతో జనాలు బయటకు రావాలంటే జంకుతున్నారు. ఈరోజు ఉమ్మడి ఆదిలాబాద్ 43.8, నిజామాబాద్ 42.7, మహబూబ్‌నగర్ 42, రామగుండం 42 డిగ్రీల మేర గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎండవేడికి ప్రజలు అల్లాడిపోతున్నారు. తీవ్రమైన ఉక్కపోతతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అధిక ఉష్ణోగ్రతలతో వర్షాలు : రేపు, ఎల్లుండి ఉత్తర, దక్షిణ తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. రాగల మూడు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు క్రమంగా ఒకటి నుంచి రెండు డిగ్రీలు పెరిగే అవకాశం

## పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు
# అన్యాయం జరగదు

**జనాభా శాతం కంటే ఎక్కువ పెరుగుతాయ్: లోక్‌సభలో అమిత్ షా**

**మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ సంబంధిత బిల్లులపై లోక్‌సభలో చర్చ**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (ప్రభాత ఉదయం)**

నియోజకవర్గాల పునర్విభజనపై విపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఖండించారు కేంద్ర హోం మంత్రి అమిత్ షా. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత దక్షిణాది రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై లోక్‌సభలో జరిగిన చర్చ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు.

**డీలిమిటేషన్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు : అమిత్ షా**

డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో జనాభా శాతం కంటే ఎక్కువ సీట్లు పెరుగుతున్నాయని అమిత్ షా వెల్లడించారు. “నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు తగ్గుతాయని కొందరు పూర్తిగా అవాస్తవమైన ప్రచారాన్ని వ్యాప్తి చేస్తున్నారు. దీని వల్ల దక్షిణాదిలో వాస్తవానికి సీట్ల సంఖ్య పెరుగుతుంది. తద్వారా ఆ రాష్ట్రాల రాజకీయ బలం పెరుగుతుంది. ఐదు దక్షిణ రాష్ట్రాలలో (ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ) ప్రస్తుతం 129 ఎంపీ స్థానాలు ఉన్నాయి. డీలిమిటేషన్ తర్వాత ఆ లోక్‌సభ స్థానాల సంఖ్య 195కు పెరుగుతుంది. అంటే మొత్తం ఎంపీలలో దక్షిణాది రాష్ట్రాల ఎంపీల శాతం 23.76 శాతం నుంచి 23.87 శాతానికి పెరుగు తుంది. తెలంగాణలో ప్రస్తుతం 17 లోక్‌సభ సీట్లు ఉన్నాయి. ఇది మొత్తం సీట్లలో 3.13 శాతం. డీలిమిటేషన్ ..మిగతా 2లో



## ఇండియా పాకిస్థాన్‌లా
# ఆంధ్రప్రదేశ్ విభజన

**బీజేపీ ఎంపీ - మంత్రులు సహా బీఆర్ఎస్ నేతల ఫైర్**

**బీజేపీ ప్రతిసారి తెలంగాణను అవమానిస్తుందని మంత్రి పొన్నం మండిపాటు**

**తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ ఎంపీ విషం చిమ్మారన్న కేటీఆర్**

**బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యకు ఎంత ధైర్యమన్న కవిత**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16 (ప్రభాత ఉదయం)**

లోక్‌సభలో డిలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల సవరణ బిల్లుపై చర్చలో భాగంగా కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణలో దుమారం రేపాయి. గతంలోని యూపీఏ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఏపీ, తెలంగాణాలను దేశాన్ని భారత్, పాకిస్థాన్‌గా వేరుచేసిన బ్రిటీషర్ల కంటే ఘోరంగా విభజన చేసిందని తేజస్వీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తన ప్రసంగంలో దేశంలో నియోజకవర్గాల పునర్విభజనకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించిన ఫార్ములాను తేజస్వీ ప్రస్తావించారు. రేవంత్ ప్రతిపాదన అత్యంత తెలివి తక్కువదని చెప్పిన సూర్య అలాంటి ప్రతిపాదనతో ముందుకెళితే ఒక వ్యక్తి, ఒక ఓటు అన్న రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రానికి విలువే ఉండదన్నారు. ఇదే సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో నాటి కాంగ్రెస్ సర్కార్ బ్రిటీషర్ల కంటే ఘోరంగా వ్యవహరించిందని ఆరోపించారు.

“నియోజకవర్గాల పునర్విభజనకు రాష్ట్ర జనాభాను, జీఎస్‌డీపీని అనుసంధానించాలంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రతిపాదన అత్యంత తెలివితక్కువది. ఇది రాజ్యాంగ విరుద్ధం. మీకు ..మిగతా 2లో

## ఫిరాయింపు ఎమ్మెల్యేల
# అనర్హత పిటిషన్

**స్పీకర్ సహా 9మంది వివరణ కోరిన హైకోర్టు**

**విచారణ మే 6కు వాయిదా**



**హైదరాబాద్, ఏప్రిల్ 16 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత వేటు వ్యవహారం మరోసారి చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 9 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పార్టీ మారలేదని స్పీకర్ ప్రకటించిన 9 మంది ఎమ్మెల్యేల తో పాటు, స్వయంగా స్పీకర్ కూడా ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. వీరంతా తమ వాదనలతో కూడిన కౌంటర్ అఫిడవిట్‌లను దాఖలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జాబితాలో ఉన్న ఎమ్మెల్యేల్లో దానం నాగేందర్,

## తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమే

**బేషరతుగా ఆయన క్షమాపణలు చెప్పాలి.. హరీష్ రావు డిమాండ్**

**హైదరాబాద్, ఏప్రిల్ 16 (ప్రభాత ఉదయం)**



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును భారత్–పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. పార్లమెంట్ ..మిగతా 2లో

## తేజస్వీ క్షమాపణలు చెప్పాల్సిందే

**జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపాటు**

**హైదరాబాద్, ఏప్రిల్ 16 (ప్రభాత ఉదయం)**



తెలంగాణ ఉద్యమాన్ని ఇండియా–పాకిస్థాన్ విభజనతో పోల్చడంపై జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. మిస్టర్ తేజస్వీ సూర్య.. తెలంగాణ ప్రజల 6 దశాబ్దాల ఆకాంక్ష అంటే నీకు అంత చులకనా? ఎంత ధైర్యం ఉంటే ఇక్కడి పోరాటాన్ని అంతలా కించపరుస్తావు? అంటూ నిప్పులు ..మిగతా 2లో

# టీవీకే మేనిఫెస్టో విడుదల

**మహిళలకు నెలకు రూ. 2,500.. నిరుద్యోగులకు రూ. 4,000**

**60 ఏళ్లలోపు మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు.. ఉద్యోగుల కోసం, పాత పెన్షన్ పథకాన్ని పరిశీలిస్తాం**

**తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల వేళ మేనిఫెస్టోను విడుదల చేసిన తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్**

**హైదరాబాద్, ఏప్రిల్ 16 (ప్రభాత ఉదయం)**

అసెంబ్లీ ఎన్నికల వేళ తమిళనాడు ప్రజలకు టీవీకే పార్టీ భారీ హామీలు ప్రకటించింది. తాము అధికారంలోకి వస్తే 60 ఏళ్ల లోపు వయస్సు ఉన్న మహిళలందరికీ నెలకు 2 వేల 500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని తెలిపింది. ఈ మేరకు పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను టీవీకే చీఫ్ విజయ్ విడుదల చేశారు. రాష్ట్రంలోని వృద్ధులు, దివ్యాంగులకు ప్రతి నెలా 3 వేల రూపాయల ..మిగతా 2లో



# నేడు శాస్త్రీపురం ఆర్ఓబీకి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభోత్సవం





**బుద్వేల్, ఏప్రిల్ 16 (ప్రభాత ఉదయం)**

మైలార్దేవుపల్లి నుంచి శాస్త్రీపురం మీదుగా వట్టె పల్లి వరకు రూ. 71 కోట్లతో నిర్మించిన రోడ్డు ఓవర్ బ్రిడ్జి పనులకు శుక్రవారం ఉదయం 8:30 గంటలకు హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ విషయాన్ని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ బ్రిడ్జి ప్రస్తుతం శాస్త్రీపురం రోడ్డు ఓవర్ బ్రిడ్జిగా పిలువబడుతుందన్నారు. ఈ బ్రిడ్జి ప్రారంభమైతే మైలావుపల్లి నుంచి ఫలక్నుమా వరకు 30 నిమిషాలలో వెళ్లడానికి అస్కారం ఉంటుందన్నారు. మైలార్దేవుపల్లి పట్టెపల్లి దగ్గర రైల్వే ట్రాక్ సిగ్నల్ ఉండటంతో తరచు రేల్వే సిగ్నల్స్ పడి గంటల తరబడి వాహనాల రాకపోకలు ఆగి పోయేవని గుర్తు చేశారు. రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో రైలు మార్గం క్రింది నుంచి ఉంటుందని, పై నుం చి వాహనాల రాకపోకలు సాఫీగా జరిగిపోతాయన్నారు. 100 పీట్ల రోడ్డుతో మైలార్దేవుపల్లి, శాస్త్రీపురం, వట్టెపల్లి, పలక్నుమా రోడ్డు వాహనదారులకు అందుబాబులోకి రానున్నదన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ తో పాటు ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు.



టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రెండవ సారి నియమితులైన మారం జగదీశ్వర్, డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ ముజీబ్ లను నగరంలోని యూనియన్ భవన్ లో కలసి సన్మానిస్తున్న రాజేంద్రనగర్ తాలూక ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు ఎం శ్రీనివాస్ యాదవ్, పోతురాజు యాదయ్య, చెంచు రామయ్య, ఎం రత్నం, వెంకటస్వామి, కె ముఖేశ్, సంజీవరావు, బెంజమిన్ తదితరులు

- బుద్వేల్, ప్రభాత ఉదయం





హైదర్ గూడ రాజపుష్ప అపార్ట్మెంట్ నుంచి నందనవనం అపార్ట్మెంట్ మీదుగా బాపుఘాట్ వెళ్లే దారిలో ఇండియన్ బ్యాంకు నుంచి కొద్ది దూరం రోడ్డు పై పారుతున్న మురుగునీరు. ఈ సమస్య మూడు రోజులుగా ఉన్నా అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. రోడ్డు పై ము రుగునీరు నిల్వకుండ జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అత్తాపూర్ సర్కిల్ అధికారులు ఈ సమస్య పట్ల దృష్టి నిలపి పరిష్కారం చూపాలని కోరుతున్నారు. -బుద్వేల్, ప్రభాత ఉదయం



# నేటి యువతరానికి క్రీడలు సాధారణం... ప్రతిభ అసాధారణం

**కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సింగ్ యాదవ్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 16 (మెట్రో ఉదయం)**



యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడం లక్ష్యంగా అడ్డగుట్ట సొసైటీ, జేఎన్టీయూ పరిసర ప్రాంతంలో ఒక కీలక అడుగు పడింది. విల్సన్ ఆధ్వర్యంలో "9కే స్పోర్ట్స్ క్లబ్" ఘనంగా ప్రారంభమైంది. ఈ స్పోర్ట్స్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సింగ్ యాదవ్ క్లబ్‌ను ప్రారంభించి యువతకు ప్రోత్సాహం అందించారు. యువతకు కొత్త దిశ ఈ 9కే స్పోర్ట్స్ క్లబ్ ద్వారా యువతకు క్రీడలలో శిక్షణ, మార్గదర్శకత్వం, ప్రోత్సాహంకంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సింగ్ యాదవ్ అందించాలనే లక్ష్యంతో ముందుకు వచ్చారు నిర్వాహకులు. కేవలం ఆటలకే పరిమితం కాకుండా, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్, ఆరోగ్యకరమైన జీవనశైలిని కూడా అలవాటు చేయించడమే ముఖ్య ఉద్దేశ్యం. ప్రతిభను ప్రోత్సహించే వేదిక ఈ క్లబ్ యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే మంచి వేదికగా నిలవనుంది. స్థానిక స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగడానికి ఇది బలమైన పునాది అవుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది. ప్రజల ప్రశంసలు... ప్రాంతీయ ప్రజలు, యువత ఈ కార్యక్రమాన్ని హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింతగా జరగాలని కోరుకుంటున్నారు. "క్రీడలు సాధారణం కావచ్చు... కానీ వాటిలో ప్రతిభ చూపడం అసాధారణం!" ఈ నినాదంతో ప్రారంభమైన 9కే స్పోర్ట్స్ క్లబ్, యువత భవిష్యత్తుకు కొత్త వెలుగులు నింపనుంది.

# అసంబద్ధ హామీలతో కాంగ్రెస్ పాలకుల మోసం

**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,ఏప్రిల్16(ప్రభాత ఉదయం)**



అసంబద్ధ హామీలతో కాంగ్రెస్ పాలకులు ఇక దేనికి నేడు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాంపల్లి ఏక్తాకాలనీలో చేపట్టిన ఆందోళనలో ఆయన పాల్గొని బాధితులకు సంపూర్ణ మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత 9 రోజులుగా విద్యుత్ విభాగంలో పని చేస్తున్న ఆర్టిసన్ కార్మికులు తమని రెగ్యులైజ్ చేయాలని డిమాండ్ చేస్తున్నా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ కార్మికులను కాంగ్రెస్ పాలకులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ హక్కులు తమకు వస్తాయని,విద్యుత్ ఆర్టిషన్ కార్మికుల న్యాయం జరుగుతుందని ఆశించారని కానీ ఇవేమీ జరగడం లేదన్నారు.ఒక బిఆర్ఎస్ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ హయాంలో వస్తే విద్యుత్ శాఖ కార్యాలయం చేస్తామని మోసం చేసిన వ్యక్తి ఆనాడు ముఖ్యమంత్రి కేసీఆర్ అయితే వారిని రెగ్యులర్ చేయకుండా కేవలం ఆర్టిషన్ క్లాస్ పెట్టి కార్మికులుగా వారికి పెట్టడం జరిగిందన్నారు.బీఆర్ఎస్ హయాంలో మోసం చేస్తే మరి ప్రజలకు మాయమాటలు చెప్పి దొంగ హామీల ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అదే తప్పు చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీని గెలిపియండి,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే విద్యుత్ శాఖ కార్మికులను ఆర్టిషన్ రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిన ప్రభుత్వం అహంకారపు మాటలు,బలుపు మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు.నిజంగా ముఖ్యమంత్రి గాని,అధికారులకు గాని చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు.అనేక రకాలుగా ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మరి ఈ విద్యుత్ శాఖ కార్మికులు ఏం పాపం చేశారని ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశారు.వాస్తవానికి ఎండనకా వానకా పగలనకా రాత్రనక గ్రౌండ్ లెవెల్ లో ఉండి ఎక్కడ ఏ సమస్య విద్యుత్ సమస్య తలెత్తిన ఫీల్డ్ లో నిలబడి గ్రౌండ్లో నిలబడి పనిచేసే కార్మికులు ఆర్టిషన్ కార్మికులు అన్నారు.వారి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విద్యుత్ శాఖలో పని చేస్తా ఉంటే కార్మికులకు న్యాయం చేయడానికి,ప్రభుత్వానికి చిత్తశుద్ధి మనస్సు ఒప్పదం లేదని అన్నారు.ఆర్టిసియన్ కార్మికులు రూ.లక్ష రూపాయలు జీతం అడగట్లేదని,ఈ విధంగా అయితే ఇతర విద్యుత్ శాఖలో ఉన్న ప్రభుత్వ అధికారులకు వచ్చే బెనిఫిట్స్ ఏవైతే ఉన్నాయో మాకు కూడా కల్పించండి అని వారు అడుగుతున్నారన్నారు.యాక్సిడెంట్ అల్ ఇన్సిడెంట్ బెనిఫిట్స్ కావచ్చు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కావచ్చు దయచేసి మాకు ఇప్పించండని వారు అడుగుతా ఉంటే ప్రభుత్వానికి చేయడానికి ఎందుకు మనసు ఒప్పడం లేదన్నారు.భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తా ఉన్నాం ప్రభుత్వాన్ని హెచ్చరించారు.తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం మీద ఏదైతే మాట ఇచ్చారో కచ్చితంగా మీరు విద్యుత్ శాఖ ఆర్టిషన్ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వం దిగివచ్చి వీరికి న్యాయం చేయాలని బిజెపి పార్టీ తరపున ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ డిమాండ్ చేయడం జరిగింది.ఆర్టిషన్ కార్మికులకు న్యాయం జరిగే వరకూ భారతీయ జనతా పార్టీ అన్ని విధాలుగా వారికి అండగా మద్దతుగా ఉంటుందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ సభ్యులు కే రాజు,ఎన్ స్వామీ,చైర్మన్,కన్వీనర్ డివిజన్ బాడీ సభ్యులు కాజాపాషా,సీతారాం నాయక్,మహమ్మద్ జాంగిర్,రాములు,నాగేశ్వరరావు, వెంకటరమణ,జనార్ధన్, బొమ్మరాజు, నరసింహ, వెంకటరమణ,మధుసూదన్ రెడ్డి,శంకర్ రెడ్డి,యాక్షన్ కమిటీ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.



రాజ్యసభ సభ్యులుగా గురువారం ప్రమాణస్వీకారం చేసిన బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్ ను కలసి అభినందనలు తెలుపుతున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు బొక్క బాల్ రెడ్డి

-బుద్వేల్, ప్రభాత ఉదయం



సదస్సులో పాల్గొన్న గ్రేటర్ కమీషనర్ ఆర్ వీ కర్ణన్

# పిల్లల రహదారి భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**బుద్వేల్ , ఏప్రిల్ 16 (ప్రభాత ఉదయం)**

పాఠశాల కు నడుచుకుంటు లేదా సైకిల్ పై వెళ్లే పిల్లలకు సురక్షితమైన మార్గాలు ఉండాలని పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఎం విష్ణు వర్ధన్ రావు, యూనిసెఫ్ ఇండియా హెల్త్ స్పెషలిస్ట్ డాక్టర్ శ్రీధర్ లు అన్నారు. పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సైన్స్, యూనిసెఫ్ సహకారంతో హిమాయత్సాగర్ లో గురువారం ఏర్పాటు చేసిన పిల్లల రహదారి భద్రత కోసం తీసుకోవల్సిన జాగ్రత్తలు అనే సెమినార్ ను వారు ప్రారంభించి ప్రసంగిం చారు. మోటారు వాహనాల చట్టం 2019 లో పిల్లలకు సంబంధించిన నిబంధనలు, వాటి అమలు అనే అంశంపై జరిగిన సదస్సులో వారు పాల్గొన్నారు. రహదారి ప్రమాదాల వల్ల చాలా మంది చిన్నారులకు ఇబ్బందులకు గురైతున్నారన్నారు. 2023 లో భారత దేశంలో పది వేల మంది పిల్లలు రహదారి ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోయారన్నారు. ఈ విషయంలో నూతన మోటారు వాహన చట్టం ప్రకారం తీసుకోవల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. కిశోర బాలలు వయస్సు రాకముందే వాహనాలు నడుపకుండ ప్రమాదకరంగా ప్రవర్తించకుండ చూడాలన్నారు. వాహనాలలో ప్రయాణించే పిల్లలు సురక్షితంగా ఉండేటట్లు చర్యదు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అధిధిగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, రవాణ, ట్రాఫిక్ విభాగాల అధికారులు పాల్గొన్నారు. పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా కు చెందిన డాక్టర్ శైలజ తెతలి, డాక్టర్ సంస్కృతి మీనన్, అమర్ ఖరీమ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య వ్యాఖ్యలు అవివేకం

**కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**

**రాజేంద్రనగర్,ఏప్రిల్16(ప్రభాత ఉదయం)**



పార్లమెంట్‌లో బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై చేసిన వ్యాఖ్యలు అవివేకంగా ఉన్నాయని కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ఆరోపించారు.బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య తెలంగాణ ఏర్పాటును 1947లో జరిగిన భారత్-పాకిస్తాన్ విభజనతో పోల్చడం అజ్ఞానం మాత్రమే కాదు.అది తీవ్రంగా అవమానకరం,సిగ్గుచేటని ఆయనఅన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ద్వేషం లేదా విభజనతో పుట్టలేదు.అది దశాబ్దాలపాటు సాగిన తెలంగాణ ప్రజల పోరాటం,త్యాగాలు,ఆకాంక్షలు,ఆత్మగౌరవం ఫలితంగా ఏర్పడిందన్నారు.60 సంవత్సరాల పోరాటం,1200 మంది విద్యార్థుల ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును దేశ విభజనతో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని..తక్షణమే బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.మహిళా రిజర్వేషన్ల బిల్లును, నియోజకవర్గాల డీలిమిటేషన్ చేస్తామని ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసి దాని గురించి మాట్లాడకుండా సందర్భం లేకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అవహేళన చేస్తూ మాట్లాడడం చాలా సిగ్గు చేటన్నారు.బీజేపీ, కాంగ్రెస్ విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తప్పకుండా ఓటు ద్వారా ఈ రెండు జాతీయ పార్టీలకు క తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారని ఎస్.వెంకటేష్ ఆకాంక్షించారు.తెలంగాణ కోసం ప్రజలు ప్రాణాలు అర్పించారు,కుటుంబాలు త్యాగాలు చేశాయి,యువత భవిష్యత్తును పణంగా పెట్టింది.ఈ పోరాటానికి నాయకత్వం వహించిన కేసీఆర్ నిరంతరం పోరాడి,తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించారు.ఈ ఉద్యమం ప్రజలదే.ఇది గౌరవానికి, స్వాభిమానానికి జరిగిన పోరాటం.ఇలాంటి నిర్లక్ష్యమైన వ్యాఖ్యలు తెలంగాణ ఉద్యమాన్ని తక్కువ చేసి చూపడమే కాకుండా, తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఒక్కరి త్యాగాలను అవమానిస్తున్నాయి.ఇంకా మరింత బాధాకరమైన విషయంఏమిటంటే,పార్లమెంట్‌లో తెలంగాణకు చెందిన బీజేపీ,కాంగ్రెస్ ఎంపీలు ఈ విషయంలో మౌనం వహించడం.తమ రాష్ట్ర గౌరవాన్ని కాపాడాల్సిన వారు స్పందించకపోవడం అత్యంత నిరాశాజనకం.బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు.బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు అనుచితమే కాదు.అవి తెలంగాణ గౌరవం,అస్థిత్వంపై నేరుగా చేసిన దాడి.ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను.వెంటనే , నిస్సందేహంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# గద్వాల మున్సిపల్ కమిషనర్ కార్మిక వ్యతిరేక ధోరణి విడనాడాలి

## అట్టడుగు కులాల పట్ల వ్యతిరేక వైఖరి సమంజసకరం కాదు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16(ప్రభాత ఉదయం)**



గద్వాల మున్సిపల్ కమిషనర్ కార్మిక వర్గ వ్యతిరేక ధోరణి వీడి సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఉప్పేర్ నరసింహ, వీవీ నరసింహ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని లింగం బావి దగ్గర జరిగిన మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాలో ఎక్కడా లేనివిధంగా గద్వాల పట్టణ మున్సిపల్ కమిషనర్ కార్మికుల పట్ల బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడం చేతగాక కార్మికులపై, సీఐటీయూ కార్మిక సంఘం పై అక్కసు వెల్లగక్కుతున్నారని విమర్శించారు. మున్సిపాలిటీలో పని చేస్తున్నది ప్రధానంగా అట్టడుగు కులాలకు చెందిన కార్మికులే ఉన్నారని వారి పట్ల ఇంత ఇంత వ్యతిరేక ధోరణి సరికాదన్నారు.పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు నాలుగు నెలల పిఎఫ్, ఈఎస్ఐ కార్మికుల ఖాతాలో జమ చేయలేదని, కార్మికులకు ఇవ్వవలసిన బట్టలు,సబ్బులు,నూనెలు రైన్ కోట్లు ఇవ్వడం లేదని, నెలనెల వేతనాలు పీఎఫ్ సక్రమంగా కార్మికుల ఖాతాలో జమ చేయడం లేదని అన్నారు.కార్మికులు చనిపోతె వారి కుటుంబ సభ్యులకు రావలసిన పరిహారాల కోసం ఇప్పటికి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలలో విధులు నిర్వహించినందుకు గాను కార్మికులకు ఇవ్వవలసిన డబ్బులు ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. డ్రైవర్లకు 18 నెలల పిఎఫ్ పెండింగ్ ఉందని,పిఎఫ్ పాత ఖాతాలో కాకుండా కొత్త ఖాతాలో జమ చేస్తున్నారని,వాహనాలకు సక్రమంగా మరమ్మతులు చేయకపోవడం వల్ల పని ప్రదేశాలలో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఒక్కరోజు కూడా వారికి సెలవు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ సంఘంగా సమస్యలను కమిషనర్ దృష్టి తీసుకెళ్లడానికి వెళ్తే మా కార్మికులతో మేము మాట్లాడుకుంటాం మేము మీతో మాట్లాడం అని అంటున్నారని, కార్మికులు సమస్యలను దృష్టికి తీసుకెళ్తే వారిని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కమిషనర్ కు కార్మికులపై ,వారి సమస్యలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే సమస్యలను పరిష్కరించాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించడం చేతగాక కార్మికులను వేధించడం సరైనది కాదన్నారు. అట్టడుగు కులాల పట్ల,కార్మిక సంఘం పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్న కమిషనర్ తన వైఖరిని మార్చుకోవాలని లేని పక్షంలో కార్మిక పోరాటాల ద్వారా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఘటన్న, జిల్లా ఉపాధ్యక్షుడు మహేష్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు లలితమ్మ, శివ,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పరమేష్, డి.రవి కమిటీ సభ్యులు కేపీ నరసింహ, శ్రీనివాస్ జాఫర్, రూతమ్మ, రాము,రవణమ్మ, జయమ్మ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ప్రారంభం

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16(ప్రభాత ఉదయం)**

గద్వాల్ లోనిప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్‌ను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. మీనాక్షి,వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. డిగ్రీ కోర్సుల ప్రవేశాల కోసం తెలంగాణ ఉన్నత విద్యామండలి దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. దోస్త్ ద్వారా ఉన్నత విద్యలో ప్రవేశాలు పొందదలచిన విద్యార్థులకు ఈ హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా పూర్తిగా ఉచితంగా రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. దోస్త్ కోఆర్డినేటర్ పి. సురేష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు తమ ఆధార్ కార్డుకు మొబైల్ నెంబర్ లింక్ చేసి ఉండాలని, అలాగే 10వ తరగతి మెమోలోని పేరు మరియు ఆధార్ కార్డులోని పేరు మధ్య ఎలాంటి తప్పులు లేకుండా చూసుకోవాలని సూచించారు.దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్‌కు సంబంధించిన వివరాల కోసందోస్త్ కో ఆర్డినేటర్ పి. సురేష్ బాబు ను 9052250692 నంబర్‌లోసంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారానికి హాజరైన డాక్టర్ బొల్లపల్లి కృష్ణ

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాజకీయ ముఖ్య సలహాదారుగా ఉన్న వేం నరేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యుని (ఎంపీ) గా అవకాశం లభించిన సందర్భంగా గురువారం భారత పార్లమెంట్లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బొల్లపల్లి కృష్ణ హాజరై వేం నరేందర్ రెడ్డికి పూలబొకే అందజేసి హార్దిక శుభాకాంక్షలు తెలియ జేశారు.



వేంను కలసిన డాక్టర్ బొల్లపల్లి కృష్ణ

# వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జంగా రాఘవరెడ్డి

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16(ప్రభాత ఉదయం):**



వేం నరేందర్ రెడ్డి ని కలసిన జంగా

న్యూ ఢిల్లీలో నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు రాష్ట్రానికి చెందిన మంత్రులు, సలహాదారులు, ఎంపీలు,ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులు పాల్గొని తమ హృదయపూర్వక శుభాకాంక్షలను తెలియజేశారు.




## జిల్లా పార్టీలో జరిగే ఏ నియామకంలోనైనా కూకట్‌పల్లి నియోజక వర్గానికి

# అత్యధిక ప్రాధాన్యత

### ఎన్నిక ఏదైనా గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పని చేయాలి

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 16 (ప్రభాత ఉదయం)**

జిల్లా పార్టీలో జరిగే ఏ నియామకంలోనైనా కూకట్ పల్లి నియోజక వర్గానికి అత్యధిక ప్రాధాన్యత ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో నూతన కమిటీని ఇటీవల ఎంపిక చేయడం జరిగింది. ఇందులో పదవులు పొందిన వారందరినీ గురువారం కూకట్ పల్లి పార్టీ కార్యాలయంలో సన్మానించారు ఈ కార్యక్రమానికి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై వారిని అభినందించారు. ఎన్నిక ఏదైనా గెలుపే లక్ష్యంగా యూత్ కాంగ్రెస్ పని చేయాలని సూచించారు. పార్టీ అభివృద్ధికి మరింతగా కృషి చేసి ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకులు ముందు ఉండాలని సూచించారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ప్రధాని మోడీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎన్ ఎస్ యు ఐ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18న నిర్వహించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రమేష్ ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు ఉద్బోధించారు.



హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి లక్ష్మణ్ కుమార్

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

## మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16 (ప్రభాత ఉదయం)**

విద్యార్థులు క్రీడల్లో రాణించి మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.గురువారం రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ సరూర్ నగర్ లోని వీ.ఎం.హోమ్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రికి పాఠశాలలోని ఎన్ సి సి విద్యార్థులు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. పాఠశాలలోని క్రీడా ప్రాంగణం లో క్రికెట్ కోర్టును మంత్రి ప్రారంబించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఈ పాఠశాలలోని ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అంకిత భావంతో పని చేస్తూ ఉండడం అభినందించదగ్గ విషయం అని పేర్కొన్నారు. ఈ పాఠశాల విద్యార్థులు విద్యారంగం లోను, క్రీడా రంగంలోను మంచి ఫలితాలను సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో అభినందనలు పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులతో మంత్రి ముఖాముఖిగా మాట్లాడి విద్యాపరమైన విషయలలో ఉపాద్యాయుల పనితీరును, మరియు అందుతున్న వసతులను తెలుసుకోవడం జరిగింది. పాఠశాల తరగతి గదులను, కంప్యూటర్ ల్యాబ్ ను, లైబ్రరీ సందర్శిచడం జరిగింది. వీ.ఏం. హోమ్ విద్యార్థినీ, విద్యార్థినిలతో కలిసి సంహ పంక్తి భోజనం చేయడం జరిగింది. బోజనం పట్ల, మెనూ పట్ల మంత్రి గారు సంతృప్తి చెందారు. ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బందికి సంబందించిన సమస్యలను మంత్రికి వివరించగా సమస్యల పట్ల మంత్రి సానుకలంగా స్పందించారు."ఈ కార్యక్రమంలో వి.ఏం.హోమ్ పాఠశాల కార్యదర్శి/డిడి సోషల్ వెల్ఫేర్ జే రామారావు, పాఠశాల ప్రిన్సిపాల్ సి నరసింహారెడ్డి, పాఠశాల సూపరింటడెంట్ శ లక్ష్మీపార్వతి, మరియు ఉపాద్యాయ, ఉపాద్యాయేతర సిబ్బంది పాల్గోన్నారు.



# కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి

### శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, ఏప్రిల్ 16 (ప్రభాత ఉదయం)**

పార్లమెంట్ లో గురువారం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన నిరంతర ప్రజా సేవకుడు, వేం నరేందర్ రెడ్డి తెలంగాణ ప్రజల గురించి, సమస్యల గురించి పార్లమెంట్ లో రాష్ట్ర హక్కులు, నిధుల గురించి తెలంగాణ ప్రభుత్వం తరపున పోరాటం చేసి, రాజ్యసభలో తెలంగాణ వాణి మరింత బలంగా వినిపించి తెలంగాణ అభివృద్ధి వారి భాగస్వామ్యం మరింత ఉండాలని కోరారు. భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, తెలంగాణ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు.

# కేపీహెచ్‌బీ ఫిష్ మార్కెట్‌లో బినామీల దందాకు చెక్

### జీహెచ్ఎంసీ నుంచి మత్స్య శాఖకు మార్కెట్ నిర్వహణ బదిలీ

### అర్హులైన మత్స్యకారులు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకే దుకాణాలు కేటాయించాలి

### గత పదేళ్లలో పేదల పేరిట సాగిన బినామీల దోపిడీపై ఆధారాలున్నాయి

### మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన కూకట్‌పల్లి కాంగ్రెస్ నేతలు

### వారం రోజుల్లో మార్కెట్‌ను పరిశీలిస్తానని మంత్రి హామీ

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 16 (ప్రభాత ఉదయం)**



కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ బాలాజీ నగర్ డివిజన్) లోని జీహెచ్ఎంసీ ఫిష్ మార్కెట్‌లో గత పదేళ్లుగా సాగుతున్న బినామీల దోపిడీకి ఎట్టకేలకు చెక్ పడింది. ఈ మార్కెట్ నిర్వహణను జీహెచ్ఎంసీ పరిధి నుంచి మత్స్య శాఖకు బదిలీ చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ముదిరాజ్, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు రాజు ముదిరాజ్, ఏఎంసీ డైరెక్టర్ ఫణీంద్ర కుమార్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కేపీహెచ్‌బీ ఫిష్ మార్కెట్‌ను స్వయంగా పరిశీలించి, శిథిలావస్థలో ఉన్న మార్కెట్ భవనానికి మరమ్మతులు చేయించాలని వారు మంత్రికి విన్నవించారు. మార్కెట్‌లోని దుకాణాలను కేవలం దళారులకే కాకుండా, అర్హులైన గంగపుత్రులు, ముదిరాజ్‌లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కేటాయించి వారికి ఉపాధి కల్పించాలని కోరారు. నేతల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మంత్రి వాకిటి శ్రీహరి.. కచ్చితంగా వారం రోజుల్లో మార్కెట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.

**గత పదేళ్లలో బినామీల దోపిడీ..**

గత పదేళ్ల ప్రభుత్వ హయాంలో పాలకుల అండతో కేపీహెచ్‌బీ ఫిష్ మార్కెట్‌లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని నేతలు తీవ్రస్థాయిలో ఆరోపించారు. పేదల పేరుతో దుకాణాలు తీసుకుని, వాటిని తమ పార్టీకి చెందిన బినామీలకు కట్టబెట్టారని మండిపడ్డారు. నిబంధనల ప్రకారం జీహెచ్ఎంసీకి నెలకు కేవలం రూ. 1000 అద్దె చెల్లించాల్సి ఉండగా.. అక్రమార్కులు, బినామీలు మాత్రం వ్యాపారుల నుంచి నెలకు రూ. 15 వేల నుంచి రూ. 25 వేల వరకు దౌర్జన్యంగా వసూలు చేసి జేబులు నింపుకున్నారని విమర్శించారు. ఇందుకు సంబంధించిన పూర్తి ఆధారాలు, సాక్ష్యాలు తమ వద్ద ఉన్నాయని వారు స్పష్టం చేశారు. గత జోనల్ కమిషనర్ మమత హయాంలోనే అధికారుల కనుసన్నల్లో ఈ అక్రమ దందా యథేచ్ఛగా సాగిందని వారు ఆరోపించారు.

**ఫలించిన రెండేళ్ల పోరాటం..**

మార్కెట్లో దళారుల అక్రమాలకు అడ్డుకట్ట వేసి, ఫిష్ మార్కెట్ నిర్వహణను మత్స్య శాఖకు అప్పగించాలంటూ టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బండి రమేష్ సహకారంతో గత రెండేళ్లుగా పెద్ద ఎత్తున పోరాటం చేశామని నేతలు గుర్తుచేశారు. సంబంధిత మంత్రులు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి విన్నవించిన ఫలితంగానే.. నేడు జీహెచ్ఎంసీ నుంచి మత్స్య శాఖకు మార్కెట్ బదిలీ జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ నిర్వహణను మత్స్య శాఖ పరిధిలోకి తేవడంతో, ఇకపై దళారీల ప్రమేయం లేకుండా నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

# మహిళలు విద్యావంతులుగా అభివృద్ధి చెందాలి

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16(ప్రభాత ఉదయం)**



మహిళలందరూ అక్షరాస్యులు గా అభివృద్ధి చెందాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ దివ్య దేవరాజ్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ఫరూక్ నగర్ మండలం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి సమావేశంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ దివ్య దేవరాజ్, జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు వీర్లపల్లి శంకరయ్య తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర గీతం తో మండల సభను ప్రారంభించారు. ఎంపీడీవో ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. మండల సభ లో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్ లు పంచాయతీ రాజ్ కమిషనర్, కలెక్టర్, స్థానిక శాసన సభ్యులు సందర్శించారు. అనంతరం వివిధ శాఖల మండల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను మండల ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం - ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంతులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా దివ్య దేవరాజ్ మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఇప్పటికి తెలంగాణలోని 558 మండలాలలో మహిళలను బస్సులకు యజమానులను చేసినట్లు వెల్లడించారు. కొత్త బస్సులను కొనుగోలు చేయాలన్న, కాంట్రాక్టు పద్ధతిలో బస్సులు తీసుకోవాలన్న ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ బాధ్యతలను మహిళలకు అప్పగించి ఉపాధి దిశగా వారిని ముందడుగు వేయించడమే కాకుండా బస్సుల కొరత కూడా తీర్చే ప్రయత్నం చేస్తున్నారని వెల్లడించారు. కేవలం బస్సులు మాత్రమే కాకుండా సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులను కూడా మహిళలకు అందిస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాల భవనాలను కూడా ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్మాణం తలపెట్టిందని. ఇందులో భాగంగా మూడు నెలల్లో 8000 భవనాలను నిర్మించేందుకు శ్రీకారం జరిగిందని అన్నారు. పలు గ్రామాలలో గ్రామపంచాయతీ ద్వారా మహిళా సంఘానికి స్థలాన్ని మహిళలు తమ హక్కుగా తీసుకున్నరని, మహిళలలో అక్షరాస్యతను పెంచే కార్యక్రమాలను కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల ప్రగతిలో సర్పంచ్ ల పాత్ర చాలా కీలకమని, 15వ ఆర్థిక సంఘం నిధులను ఉపయోగించుకొని సర్పంచులు గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ .. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పని చేయాలని అన్నారు. ఇటీవల వాహనాలు విపరీతంగా పెరిగి, ట్రాఫిక్ సమస్యల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని నివారించే దిశగా ప్రజలు, అధికారులు, పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, హెల్మెట్, సీటు బెల్ట్ ప్రతి ఒక్కరు విధిగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని, ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడకం ద్వారా ప్రమాదాల నివారణకు సహకరించాలని, కోరారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగంగా వెళ్లడం వంటివి నివారించుకోవాలని అన్నారు. ఇలాంటివి చోటు చేసుకోకుండా పోలీసులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం యుద్ధప్రాతిపదికన కొనసాగుతుందని, వర్షాకాలం వస్తే ఇబ్బందులు ఎదురవుతాయని ఉద్దేశంతో వేసవిలోనే అన్ని ఇండ్లను పూర్తిచేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేలా అధికారులు పని చేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలని ఆ దిశగా అందరూ పని చేయాలని అన్నారు. జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణ పక్కాగా అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు చాలా వరకు ఇప్పటికే పూర్తి కాగా మిగిలినవి చివరి దశలో ఉన్నాయని తెలిపారు. అతి త్వరలో మిగతా వాటిని కూడా పూర్తి చేస్తామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి ఎలాంటి సమస్యలు సర్పంచ్లు తన దృష్టికి తెచ్చిన వెంటనే స్పందిస్తున్నానని ఆయన వెల్లడించారు. అదేవిధంగా ప్రజా పాలనలో భాగంగా 99 రోజుల కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పరిధిలో విజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులు, అంగన్వాడీ విద్యార్థులకు యూనిఫాంలు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్, డిపిఓ సురేష్ మోహన్, పిడి డి.ఆర్.డి. ఏ శ్రీలత, డిసిపి శిరీష, ఆర్డీవో సరిత ఎంపీడీవో బన్సీలాల్, ఏసిపి లక్ష్మీనారాయణ, తాసిల్దార్ నాగయ్య, సర్పంచులు, అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



### సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా

# ప్రభుత్వ కార్యక్రమాలు

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో ప్రజలకు అవగాహన**

**హెచ్ పివి వ్యాక్సిన్ తో సర్వైకల్ క్యాన్సర్ నివారణ**

**అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.**

**ఎర్రవల్లి మండల స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16 (ప్రభాత ఉదయం)**

సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం వివిధ పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలతో ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. 99 రోజుల కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఎర్రవల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని 10 ముఖ్యాంశాలను అజెండాగా తీసుకొని 99 రోజులపాటు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించడం జరిగిందని, గ్రామసభలు కూడా పూర్తి చేశామన్నారు. మండల స్థాయి సమావేశాల అనంతరం నియోజకవర్గ స్థాయిలోనూ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హెచ్ పివి వ్యాక్సిన్ తో సర్వైకల్ క్యాన్సర్ ను నివారించవచ్చుని 14 ఏళ్ల అమ్మాయిల అందరికీ వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లు రాని వారికి తర్వాత విడతలో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. పోషణ్ పక్వాడలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల చిన్నారులు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నందున వినియోగించుకోవాలన్నారు. సర్పంచులు తమ పరిధిలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను క్రమం తప్పకుండా సందర్శిస్తుంటే అక్కడి పని తీరు మెరుగుపడుతుందన్నారు. రేషన్ కార్డులు లేని అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని, తొందరగానే ఇవ్వడం జరుగుతుందని నిరంతర ప్రక్రియగా పేర్కొన్నారు. రైతులు ఆయిల్ పామ్ పంటలు సాగు వేస్తే లాభసాటిగా ఉంటుందని, యూరియా వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. రైతు బీమా తో పాటు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం అరైవ్, అలైవ్ వారోత్సవాల్లో రహదారి భద్రతపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వాహనదారులు కూడా నిబంధనలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు. ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పలువురు గర్భిణీలకు సామూహిక సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్య, సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందు ఎర్రవల్లి మండల వివిధ శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. అలాగే వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజలు తమ ప్రాంత సమస్యలను గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఎర్రవల్లి మండల ప్రత్యేక అధికారి సుషిత, తహసిల్దార్ నరేష్, ఎంపీడీవో మహేష్, సర్పంచ్ అనిత, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నత చదువులతోనే ఉజ్వల భవిష్యత్తు

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించడం శుభసూచకం.**

**విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుని**

**జిల్లా అభివృద్ధికి సహకరించాలి.**

**ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన సభ.**

**పాల్గొన్న జిల్లా కలెక్టర్, గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16(ప్రభాత ఉదయం)**

జిల్లా విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి ఆధ్వర్యంలో గురువారం గద్వాల ఐడిఓసి సమావేశపు మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను చాటిన జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడుతో కలిసి ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులతోపాటు కేజీబీవీ, గురుకుల విద్యాలయాల్లోనూ చదివి టాపర్లుగా నిలిచిన సుమారు 125 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో జిల్లా మెరుగైన ర్యాంకు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు, కళాశాలల యాజమాన్యాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్ తర్వాత ఉన్నత విద్యాభ్యాసం చేసేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని, వైద్య వృత్తిలోనూ రాణించి జిల్లాలోనే తమ సేవలందించాల్సిందిగా కలెక్టర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. గద్వాలలో అడ్వాన్స్ టెక్నాలజీ స్కిల్ సెంటర్ ద్వారా వివిధ అంశాల్లో నైపుణ్యాలు ఇస్తున్నందున యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం 2026-2027 విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలలలోనూ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తోందన్నారు. కేటి దొడ్డి వద్ద రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని, నియోజకవర్గానికి ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ను కూడా ఏర్పాటు చేస్తుండడంతో విద్యాపరంగా ముందుకెళ్లేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ..విద్యారంగంలో వెనుకబడ్డ మన జిల్లాలో ఈ ఏడాది ఇంటర్లో మంచి ఫలితాలు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంజినీరింగ్, మెడిసిన్ కోర్సులే కాక బిబిఏ వంటి కోర్సులు కూడా చదవాలని సూచించారు. ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యతనిస్తూ జిల్లాలో అనేక విద్యాసంస్థలను నెలకొల్పడం జరుగుతోందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అలంపూర్ శాసనసభ్యులు విజేయుడు మాట్లాడుతూ ఇంటర్ ఫలితాల్లో మన జిల్లా ఈ ఏడాది రాష్ట్రంలో ద్వితీయ సంవత్సరంలో 14వ స్థానం, ప్రథమ సంవత్సరంలో 18వ స్థానం చేరుకుని ప్రతిభ చాటడం జరిగిందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులోనూ ఇలాగే చదివి తమ తల్లిదండ్రులకు, గురువులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. చదువుతోనే ఎవరైనా సరే ఉన్నత స్థాయికి చేరుకోగలుగుతారని పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, కళాశాలలకు ముఖ్య అతిథులు ప్రశంసా పత్రాలు అందజేశారు. అంతకుముందు పలువురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్ సిఓ శ్రీనివాసులు, డిఐఈఓ హృదయ రాజ్, వివిధ కళాశాలల ప్రధానాచార్యులు, అధ్యాపకులు, ఇతర ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో
# ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు

**అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయించిన రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 16(ప్రభాత ఉదయం)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాసరావు గారి ఆదేశానుసారం గద్వాల రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం రోజు గద్వాల ప్రాంత ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా జోగుళాంబ గద్వాల జిల్లా పోలీస్ శాఖ తరపున ఈ నెల 13 నుంచి 18 వరకు రహదారి భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్నామని ప్రజలకు, ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ అనేక కార్యక్రమాలు చేస్తున్నామని, రహదారి ప్రమాదాల నివారణకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ - అలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా గురువారం నాలుగవ రోజున ఆటో డ్రైవర్లకు దగ్గరుండి కంటి పరీక్షలు చేయించడం జరిగిందని రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు రహదారి భద్రత వారోత్సవాలను తప్పక పాటించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ తో పాటు వారి సిబ్బంది పాల్గొన్నారు

## ఇంటర్ ప్రథమ సంవత్సరంలో
## మార్కులు తక్కువగా వచ్చాయని ఓ బాలిక ఆత్మహత్య


**బుద్వేల్, ఏప్రిల్ 16 (ప్రభాత ఉదయం)**

ఇంటర్మీడియల్ ప్రథమ సంవత్సరం లో మార్కులు తక్కువగా వచ్చాయని మనస్థాపానికి గురైన ఓ బాలిక ఇంట్లో ఎవరి లేని సమయంలో ఫ్యాన్ కు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన బుధవారం మైలార్దేవుపల్లి లో జరిగింది. మైలార్దేవుపల్లి పోలీసుల కథనం ప్రకారం... మైలార్దేవుపల్లి ప్రాంతంలో నివాసం ఉండే ఓ మైనర్ బాలిక శంషాబాద్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతుంది. ఇటీవల ప్రకటించిన ఫలితాలలో ఆమెకు మూడు సబ్జెక్టులలో తక్కువ మార్కులు వచ్చాయి. దానికి ఆ బాలిక మనస్థాపానికి గురయ్యింది. తండ్రి ఏ ఫర్వాలేదు. ఇంప్రూవ్మెంట్ రాయవచ్చని చెప్పాడు. దానికి సరేనన్న ఆ బాలిక బుధవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ప్యానుకు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. బయట నుంచి ఇంటికి వచ్చిన తల్లి ఇంట్లోకి వెళ్లి చూడటంతో తన కూతురు ఆత్మహత్య చేసుకుని ఉంది. మైలార్దేవుపల్లి పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృ తదేహాన్ని పోస్టుమార్థం నిమిత్తం ఉస్మానియా మార్చ్యురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరని సదానంద్‌కు మాతృ వియోగం

**బుద్వేల్, ఏప్రిల్ 16 (ప్రభాత ఉదయం)**

బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బుద్వేల్ వాస్తవ్యులు కోరని సదానంద్ మాతృమూర్తి కోరని దుర్గమ్మ (78) బుధవారం తమ నివాసంలో తుది శ్వాస విడిచారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న దుర్గమ్మ బుద్వేల్ లో మరణించారు. దుర్గమ్మ భర్త కోరని లక్ష్మయ్య గతంలోనే మరణించారు. దుర్గమ్మ కు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. ఆమె సమాధి కార్యక్రమాలు శుక్రవారం స్థానిక శ్మశాన వాటికలో నిర్వహించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.



కోరని దుర్గమ్మ



జలమండలి ఎండి అశోక రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## నియోజకవర్గంలో త్రాగు నీరు, డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి.. ప్రజలకు పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం: జలమండలి ఎండి అశోక్ రెడ్డి**

**మల్కాజిగిరి, ఏప్రిల్ 16(ప్రభాత ఉదయం)**

నియోజకవర్గం త్రాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి జలమండలి ఎండీ అశోక్ రెడ్డితో మల్కాజ్గిరి ఎమ్మెల్యే నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో నెలకొన్న త్రాగునీటి కొరత, డ్రైనేజీ సమస్యలను ఎమ్మెల్యే వివరంగా తెలియజేశారు. ప్రధానంగా నియోజకవర్గంలోని మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని హెడ్ కాలనీల ట్రంక్ మైన్ పనులకు ఇప్పటికే మంజూరైన నిధులను తక్షణమే విడుదల చేసి పనులు వేగవంతం చేయాలని కోరారు. అందుకుసానుకూలంగా స్పందించిన జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, పవన్, తిరుపతి రావు, నర్సింగ్ రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.